## కృష్ణాజిల్లా నూతన కలెక్టర్‌గా డీకే బాలాజీ



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : 2020 లో కర్నూలు మున్సిపల్ కమిషనర్ గా నియమితు లైన బాలాజీ నేడు కృష్ణా జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నూతన కలెక్టర్ గా ఎంపికైన డీకే బాలాజీ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ గా వ్యవహరిస్తున్నారు.

## నేడు మచిలీపట్నంలో పెద్ద ఎత్తున ర్యాలీ




వివరాలు 2లో...


నేటి దినపత్రిక
# సూర్య
17వ వసంతంలోకి..
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 5 ఏప్రిల్ 2024 | పేజీలు 8





# ఓటర్లలో చైతన్యానికి ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు

**అర్బన్ పరిధిలో ఓటింగ్ శాతం పెంచేందుకు, ఎథికల్ ఓటింగ్‌కు చర్యలు : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: దేశ ప్రజాస్వామ్య విశిష్టతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని.. జిల్లాలో ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా, వినూత్నంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా గురువారం విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ఈవీఎం-బ్యాలెట్ యూనిట్ నమూనాను కలెక్టర్ డిల్లీరావు..

మిగతా 2లో



## మంచి చేసిన వారినే గెలిపించండి

- నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా
- నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం
- ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: పట్టణంలోని 11వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని

మిగతా 2లో...

# పాత కాపుల మధ్య పోటీ

**నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టం కట్టేనో..?**



అవనిగడ్డ మేజర్ న్యూస్ : అవనిగడ్డ నియోజక వర్గంలో పాత కాపులే పోటీలో తలపడను న్నారు. మే 13 వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ అధికార పార్టీ అభ్యర్థిగా సింహాద్రి రమేష్‌బాబు, కూటమిలో జనసేన అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందె శ్రీరామమూర్తులు తలపడనున్నారు. వీరు ముగ్గురు 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ పడగా సింహాద్రి రమేష్‌బాబు విజయం సాధించారు. అధికార పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అవనిగడ్డ ఎం.ఎల్.ఎ అభ్యర్థిగా సింహాద్రి రమేష్ బాబును నెల రోజుల క్రితమే ప్రకటించడంతో ప్రచారంలో దూసుకుపో తున్నారు. ఈ నెల 2 వ తేది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందె శ్రీరామమూర్తిని ప్రకటించడం, 4వ తేది గురువారం కూటమిలో భాగంగా జనసేన పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. గత రెండు నెలలుగా కూటమిలో భాగంగా జనసేన పార్టీకి అవనిగడ్డ సీటు కేటాయించడం జరుగుతుందని వార్తలు రావడంతో ఆ పార్టీ టిక్కెట్ కోసం ఆశావాహులు

మిగతా 2లో

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వస్తే కల్పించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనను త్వరగా పూర్తి చేయాలని, బిఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్లకు పోలింగ్ కేంద్రం వివరాలు తెలియచేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను, బిఎల్ఓలను ఆదేశించారు. గురు వారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సెక్టార్ 3 లోని పాత గుంటూరు, వినోభా నగర్, ఎల్బీ నగర్ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను ఏఆర్ఓలు, సెక్టోరల్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికా రులతో కలిసి పరిశీలించి తగు ఆదేశా లు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ సార్వ త్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వస తులైన ర్యాంప్‌లు, ఓటర్ల రాకపో కలకు వీలుగా బ్యారికేడింగ్, త్రాగునీ రు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాల కల్పన వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలు పాఠశాలల్లో ఉన్నందున, కొన్ని గదుల్లో నాడు నేడు పనుల సామాగ్రి, ఇతర మెటీరియల్ ఉంటే వాటిని సంబందిత ప్రదానోపాద్యాయులతో చర్చించి వేరే గదులకు తరలించాలన్నారు. ఒకే కేంద్రంలో ఉండే ఒకటి కంటే అధికంగా పోలింగ్ స్టేషన్లు ఉంటె ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఏఈ భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేంద్రానికి సంబందిత పోలింగ్ కేంద్రం నంబర్, బిఎల్ఓ పేరుతో బోర్డ్ లను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను, పోలింగ్ కేంద్రాలను సెక్టోరల్ అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏఆర్ఓలు కూడా నియోజకవర్గంలో ర్యాండంగా కొన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలన్నారు. అనంతరం బిఎల్ఓలతో గత ఎన్నికల్లో జరిగిన పోలింగ్ సరళి, పోలింగ్ శాతం ఇతర వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ బిఎల్ఓలు తమ పరిధిలో ప్రతి ఓటరు ఓటింగ్ లో పాల్గొనేలా ఓటింగ్ శాతం పెంచాలని, ఓటర్లకు పోలింగ్ స్టేషన్ వివరాలు తెలియచేయాలన్నారు. పర్యటనలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, వెంకట లక్ష్మి, సెక్టోరల్ అధికారులు నాగ శేషు, శ్రీధర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిఈఈ శ్రీధర్, ఏసిపిలు మురళి, అజయ్ కుమార్, మేనేజర్ ఎస్.ఎన్. ప్రసాద్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అక్కడ అబ్బాయి - ఇక్కడ అమ్మాయి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : భారతీయ యువతి.. అందునా ఆంధ్రా అమ్మాయి.. పైపెచ్చు ఫక్తు పదహారణాల పల్లె పడుచు.. కట్ చేస్తే.. బెల్జియం యువకుడితో ఆమె పెళ్ళి అంగరంగ వైభవంగా జరిగింది. అది కూడా హిందూ సాంప్రదాయం ప్రకారం మేళతాళాలు, మంగళ వాయిధ్యాలు, పురోహితుల మంత్రోచ్చార ణలు, ఇరు పక్షాల బంధుమిత్రుల కోలాహలం నడుమ శాస్త్రోక్తంగా.. కన్నుల పండుగలా జరి గింది. గుంటూరు శివారు గ్రామమైన లాలుపు రానికి చెందిన ఆములోతు నరసింహారావు, కనకలక్ష్మీ దంపతుల కుమార్తె అయిన అములోతు పుష్పలత హైదరాబాద్ టీసీఎస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పని చేస్తూ.. ఒక ప్రాజెక్టుపై వర్క్ చేసేందుకు బెల్జియం వెళ్ళింది. అక్కడ అదే ప్రాజెక్టులో పనిచేస్తున్న బెల్జియం దేశంలోని వెస్ట్ ఫ్లాండర్స్ ప్రాంతానికి చెందిన జోజెఫ్, మార్లిన్ దంపతుల కుమారుడైన క్రిస్ పోలేంటితో



పరిచయం కలిగింది. తర్వాత కాలంలో ఆ పరిచయం కాస్తా విడదీయరాని స్నేహబంధంగా.. అనంతరం ఒకరిని ఒకరు విడిచి ఉండలేని ప్రేమ బంధంగా మారింది. చివరికి మనసులు కలిసిన ఇద్దరు, ఇకపై జీవితంలో కూడా కలిసి నడవాలని నిర్ణయించుకున్నారు. వారి నిర్ణయానికి ఇరుపక్షాల తల్లిదండ్రులు కూడా ఆనందంగా తమ అంగీకారం తెలిపిన నేపథ్యంలో వారిద్దరి వైవాహిక జీవితానికి మార్గం సుగమం అయింది. ముఖ్యంగా హిందూ సంస్కృతి, సాంప్రదాయాలపై విశేషంగా మక్కువ చూపిన క్రిష్ కుటుంబం లాలుపు రంలోని పెళ్లికూతురు కుటుంబ సభ్యుల మధ్య వివాహం జరపాలని నిశ్చయించుకున్నారు. దీంతో లాలుపురంలోని ఏఎస్ఆర్ కళ్యాణ మండపం వేదికగా గురువారం ఆ జంట ఒక్కటైంది. క్రిష్ కుటుంబ సభ్యుల కోరిక మేరకు వారి కళ్యాణం కమ ణీయంగా జరిగింది. ఇదిలా ఉంటే యూరప్ ఖండానికి చెందిన వరుడి బంధువులు తెలుగింటి సాంప్రదాయ వస్త్రాలు ధరించి వివాహ వేడుకలలో పాల్గొనడం మరో విశేషం. గ్రామానికి చెందిన స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

# రామాయణ పఠనం ఆనందదాయకం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : మానవుడు తన జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలంటే రామాయణ పఠనం ఆవశ్యకత ఎంతైనా ఉందని సత్సంగ్ సభ్యులు ఆధ్యాత్మిక ప్రవచకులు కె.వి.కోటేశ్వరరావు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గురువారం సంక్షిప్త రామాయణంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటేశ్వరరావు తన ప్రవచనాన్ని కొనసాగిస్తూ జీవితంలో అజ్ఞానాన్ని దూరం చేసి జ్ఞాన మార్గంలో నడవాలంటే రామాయణ పఠనం చేయాలన్నారు. రామాయణం పఠనం వలన శాంతి, సౌఖ్యం కలుగుతాయన్నారు. శ్రీరాముని దివ్యస్వరూపం దర్శన భాగ్యంతో అనంతంలోని ఆనందాన్ని పొందుతారన్నారు. కార్యక్రమంలో మన్నవ రవిప్రసాద్, తూనుగుంట్ల సుందరరామయ్య, వి. శివారెడ్డి, అంకినీడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసానిచంద్రశేఖర్ ప్రచారం ప్రారంభం

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం లోని శృంగారపురం రేవేంద్రపాడు ,తుమ్మపూడి చిలుకూరు గ్రామాల్లో గురువారం గుంటూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసానిచంద్రశేఖర్ ప్రచారాన్ని ప్రారంభించారు .గ్రామాల్లోని దళిత వాడల్లో పర్యటించి ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ప్రజల మధ్య నడుచుకుం టూ ప్రజల. సాధకబాదలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు . చంద్రశేఖర్ నుశాలు వాలతో సన్మానించి సత్కరించారు . దళితవాడలో ఉన్న చర్చిల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు



జరిపారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని. శ్రీ అనిత ,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు ,పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు, మొవ్వ చంద్రం రవికాంత్, మాధురి, యేమి నేనికోటేశ్వరరావు ,పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ ,గద్దె వాసు ఇంటూరి శ్రీనివాసరావు కొప్పుల మధుబాబు ,కాసర్నేని జస్వంత్, అంచే మారుతి వరప్రసాద్ ,ఇజ్జ గాని శంకర్ కాకా బాబు, ఎడ్ల సాయి కృష్ణ అశోక్. పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదిత రులు. పాల్గొన్నారు.

# ఆలపాటి జన్మదిన వేడుకల్లో పెమ్మసాని



గుంటూరు, మేజర్ న్యూస్ : 'నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలి. ప్రజా సంక్షేమం కోరే రాజా గారు వంటి నాయకులు ప్రజలకు ఎల్లకాలం అందుబాటులో ఉండాలి.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అభిలాషించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి 64వ పుట్టినరోజు సందర్భంగా గుంటూరులోని ఆలపాటి నివాసంలో డాక్టర్ పెమ్మసాని గురువారం కలిశారు. ఆలపాటిని కలిసిన పెమ్మసాని ముందుగా గౌరవ సత్కారం చేసిన అనంతరం ఆలపాటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలపాటి మాట్లాడుతూ ఎన్నికల బిజీ షెడ్యూల్ సమయంలోనూ తన పుట్టినరోజును గుర్తుంచుకొని ఇంటికి వచ్చి మరీ శుభాకాంక్షలు తెలియజేసిన పెమ్మసాని వ్యక్తిత్వాన్ని ఆయన అభినందించారు. పెమ్మసాని వంటి నాయకులు మన పార్లమెంట్ కు రావడం గుంటూరు జిల్లా వాసుల అదృష్టమని తెలియజేశారు.

# చంద్రబాబుకు తప్పని ఉసురు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇంటి వద్ద వాలంటీర్లతో పింఛన్ పంపిణీని చంద్రబాబు అడ్డుకోవడంతో.. సచివాలయాల వద్ద మండే ఎండ ల్లో పండుటాకులైన అవ్వాతాతలు, దివ్యాంగులు అనేక అవస్థలు పడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్చు శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబా బుకు వారి ఉసురు తప్పక తగులుతుందని శపించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఓర్చు శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశంలోనే ఎక్కడా లేని విధంగా 3 వేల రూపాయల పింఛన్ రంచన్‌గా ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని వ్యాఖ్యానించారు. అత్యధికంగా అక్షరాలా 66 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం కూడా మనదేనని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా ఇంటికెళ్లి మరీ స్వచ్ఛందంగా పింఛన్ అందించే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన మొట్టమొదటి రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అని ఆయన గర్వంగా ప్రకటించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలే కాక ప్రపంచం మొత్తం ప్రశంసిస్తున్న ఈ వ్యవస్థపై కన్నుకుట్టిన చంద్రబాబు ముసలివారిని, దివ్యాంగులను ఇబ్బంది పెట్టే రీతిలో దానికి ఆటంకం కలిగించారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు తీరు చూసి ప్రజలకు ఒక్కసారిగా ఆనాటి జన్మభూమి కమిటీల అరాచకాలు గుర్తుకు వచ్చాయనీ.. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో కూటమి ఓటమి ఖాయమనీ.. ఓర్చు శ్రీనివాసరావు ముందస్తు జోస్యం చెప్పారు.

# వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధికి కృషి - గళ్ళా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజ కవర్గ పరిధిలో ఉన్న వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధికి కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నా రు. గురువారం గుంటూరు చుట్టుగుంట వాకింగ్ ట్రాక్ లో మాధవి పర్యటించారు. ఈ సందర్భముగా వాకర్స్ ను కలుసుకొని, అక్కడ ఎదురుకొంటున్న సమస్యలను తెలుసుకొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం వాకింగ్ ట్రాక్ లను అభివృద్ధి చేస్తామని, రోజుకు వందల మంది ప్రజలు చుట్టుగుంట వాకింగ్ ట్రాక్ కు వస్తారని, వారికి మెరుగైన వసతులు కల్పిస్తానని మాధవి హామీనిచ్చారు. అనంతరం చుట్టుగుంట రైతు బజార్ లో ఆమె పర్యటించి, ప్రజలను కలుసుకుని, పలు విషయాల పై వారితో వాకబ్బు చేసారు. ఈ కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, కసుకుర్తి హనుమంతరావు, అప్పారావు యాదవ్, బుడే, ఆదక శ్రీను, చెంబేటి మణి కుమారి,లామ్ వర్ధన్, రాజీవ్ ఆనంద్, యాకోబు,చంద్ర, ప్రమీల, దాసరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టి



**విద్యార్థినిలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు**

**రక్తహీనతను నివారించేందుకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు**

**జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు**

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై శ్రద్ధ చూపుగలుగుతారని, రక్త హీనత నివారణకు అందించే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను పిల్లలకు క్రమం తప్పక ఉపయోగించేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు కోరారు. స్థానిక పటమట లోని కోనేరు బసవ పున్నయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టి పెట్టటం జరుగుతుందన్నారు.

విద్యార్థినిలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి అనీమియా శాతాన్ని నమోదు చేసి రక్తహీనతను నివారించేందుకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 947 కేంద్రాల ద్వారా 5,23,188 పింక్ కలర్ చిన్న మాత్రలు, 9,24,973 బ్లూ కలర్ పెద్ద మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు.మధ్యాహ్న భోజనం అనంతరం ఐరన్ మాత్రలు తీసుకునేలా ఉపాధ్యాయులు నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మాత్రల ఫలితంగా విద్యార్థులలో రక్తహీనత శాతం క్రమంగా తగ్గుముఖం పట్టిందన్నారు. పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించే నేపథ్యంలో మాత్రల వాడకం నిరంతరంగా జరగాలనే ఉద్దేశంతో ఆరు వారాలకు సరిపడ ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ మాత్రలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసి క్రమం తప్పకుండా వినియోగించేలా చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. మహిళలు గర్భందాల్చిన నాటి నుండే పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యవంతమైన శిశువుల జననానికి చర్యలు తీసుకోవడం, కిశోర బాలికలకు అవసరమైన సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా భవిష్యత్‌లో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మింప చేయలన్నదే లక్ష్యం అన్నారు.

పంపిణీ చేసిన ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పక వినియోగించి పాఠశాలల పునఃప్రారంభం నాటికి విద్యార్థులు మరింత ఆరోగ్యవంతులై విద్య పట్ల శ్రద్ధ చూపేలా తల్లిదండ్రులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం సుహాసిని, ఆర్బీఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జి. మాధవి, విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కెవి ఎల్ ఎన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ సాగర్, డీపీఎంఒ డా.నవీన్, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.నీహారిక, డా.ఉస్మాన్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మను దర్శించుకున్న సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని ) బిజెపి టిడిపి జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి సుజనా చౌదరి కెనాల్ రోడ్డు వద్ద ఉన్న వినాయకుని ఆలయంలో ప్రత్యేకత పూజలు నిర్వహించి అనంతరం ఇంద్రకీలాద్రి బెజవాడ కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఉత్తరాంధ్ర ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న,మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా సుజనా చౌదరిని శాలువాతో సత్కరించి గజమాలతో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనాలతో దుర్గమ్మను దర్శించిన అనంతరం భవానిపురం శివాలయం సెంటర్ వద్ద టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి ఎన్నికల ఉమ్మడి పార్టీ కార్యాలయాన్ని సుజనా చౌదరి ప్రారంభించారు. మెడలో పసుపు కండువాలు ధరించి సుజనా కి తెలుగుదేశం పార్టీ మహిళలు కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. అనంతరం ఊర్మిళ నగర్ వద్ద చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

## 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు సీజ్ చేశారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ శివారు నిమ్మగడ్డలో ఎం. వెంకటేశ్వరరావు, ఎ.వెంకటేశ్వరరావులకు చెందిన రెండు వేర్వేరు బ్రాయిలర్ కోళ్ల ఫారాలలో సుమారు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. సమాచారం మేరకు దాడులు నిర్వహించగా రెండు కోళ్ల ఫారాలలో పది క్వింటాళ్ల చొప్పున బియ్యం లభించాయి. చల్లపల్లి సీఐ సిహెచ్. నాగప్రసాద్, ఎస్ఐ సిహెచ్. చిన్నబాబు, వీఆర్వో కిరణ్ లు దాడుల్లో పాల్గొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామమని తహసీల్దార్ బి.సుమతి హెచ్చరించారు. గురువారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇసుక అక్రమ రవాణాపై దృష్టిపెట్టినట్లు తెలిపారు. బుధవారం రాత్రి చల్లపల్లి మీదుగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అడ్డుకున్నట్లు చెప్పారు. రెండు టిప్పర్లకు రూ.50వేల చొప్పున జరిమానా విధించినట్ల తెలిపారు. నడకుదురు వద్ద ఎనిమిది ఎడ్ల బళ్లకు రూ.రెండు వేల చొప్పున జరిమానా వ్విధించినట్లు వివరించారు. ఈ తనిఖీల్లో చల్లపల్లి ఎస్ఐ సిహెచ్.చిన్నబాబు, ఆర్ఐ కృష్ణమోహన్, వీఆర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నందిగామ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ మాజీ ఎమ్మెల్యే సౌమ్య కార్యాలయంలో గురువారం సాయంత్రం ముస్లింలకు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ పార్లమెంట్ ఎన్డీయే కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీనేని చిన్ని, సౌమ్యలు మాట్లాడుతూ ఇస్లాం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే రంజాన్ మాసం, వారికి శుభం కలిగించాలి.మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్,రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు దైవం అనుసరించిన మార్గంలో నడవాలి.ముస్లింలు రంజాన్ మాసాన్ని పవిత్రంగా భావించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ప్రజల మధ్య సోదర భావం, మతసామరస్యాన్ని పరిమళింపజేస్తుంది. ఎన్డీఏ కూటమి విజయవాడ పార్లమెంటు నందిగామ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థులు కేసినేని చిన్ని, తంగిరాల సౌమ్యలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరీముల్లా, షేక్ ఇమామ్ జానీ, షేక్ కాజా, షేక్ దిలవర్, కోగంటి బాబు, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీ నారాయణ, రబ్బాని, అసిన్ భాష,శాఖమూరి స్వర్ణలత, యరగాని కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నూతన బీజేపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం





**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్:** స్థానిక పశ్చిమ నియోజక వర్గంలో స్వాతి రోడ్డు లో బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యాలయం గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజన చౌదరి, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేసినేని శివనాద్ వన్ టౌన్ వినాయకుని గుడిలో పూజలు నిర్వహించి తదుపరి కనకదుర్గమ్మని దర్శించుకున్నారు. అనంతరం భవానీపురం హజరత్ గాలిబ్ షాహిద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం భవానిపురం స్వాతి రోడ్ లో ఏర్పాటు చేసిన పశ్చిమ నియోజకవర్గం బీజేపీ కార్యాలయంను ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా టీడీపీ, జనసేన బలపరిచిన కూట మి అభ్యర్థిగా బీజేపీ నుండి సుజన చౌదరిని కలిసి కట్టుగా గెలిపించుకోవా ల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం భవానిపురం ఊర్మిళ నగర్ చర్చ్ నందు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వెంకన్న, నాగుల్ మీరా, జలీల్ ఖాన్, ఎంఎస్ బేగ్, బొమ్మసాని సుబ్బారావు, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొబ్బూరి శ్రీరామ్, బీజేపీ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ పొట్టి శ్రీహరి, బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారి బి ఎస్ కే పట్నాయక్, బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర నాయకులు, బీజేపీ అభిమానులు, టీడీపీ అభిమానులు, టీడీపీ రాష్ట్ర నాయకులు, జనసేన పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చూపిన కమిషనర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజలకు మంచి చేయాలంటే విజ్ఞాపన పత్రం అవసరం లేదని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు నిరూపించారు. గురువారం 30వ డివిజన్లోని కాలేఖాన్ పేట మురుగు కాలువసెంటర్ వద్ద మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కృష్ణా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన నాటి నుండి చల్లపల్లి, నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు ప్రాంతాల నుండి యూనివర్సిటీకి వచ్చే విద్యార్థిని, విద్యార్థులు కాలేఖాన్ పేటసెంటర్లోబస్సు దిగి యూనివర్సిటీ బస్సు వచ్చేవరకు నిరీక్షించే సమయంలో చుట్టుప్రక్కల టాయిలెట్స్ లేకపోవడంతో యూనివర్సిటీ కి వెళ్లే వరకు టాయిలెట్‌కి వెళ్లకుండా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆనాటి నుండి అధికారులుకానీ, రాజకీయ నాయకులు గానీ, ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయించలేదు. ఇటీవల మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చిన బాపిరాజు నేడు మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయించడం గొప్ప విషయం అని విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ విషయమై కమిషనర్ ను సంప్రదించగా డివిజన్ పర్యటనల్లో విద్యార్థిని విద్యార్థుల సమస్య తన దృష్టికి వచ్చిందని అందువల్ల ఈ మొబైల్ టాయిలెట్ అందుబాటులో పెట్టామని, విద్యార్థినీ, విద్యార్థులే కాకుండా, పబ్లిక్ ఎవరైనా వాటిని ఉపయోగించుకోవచ్చని అన్నారు. తన దృష్టికి వచ్చిన వెంటనే సమస్యకు పరిష్కార మార్గం చూపిన కమీషనర్ కు విద్యార్థినీ విద్యార్థులతో పాటు స్థానికులు కూడా కృతజ్ఞతలు తెలిపారు.



## హరిత విప్లవానికి ఆద్యుడు జగ్జీవన్ రామ్

### కేయూ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** దేశంలో హరిత విప్లవానికి నాంది పలికిన వ్యక్తి, పాలనాదక్షుడు బాబు జగ్జివన్ రామ్ అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భముగా ఎస్సీ, ఎస్టీ విభాగం ఆధ్వర్యములో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఐదు దశాబ్దాల పాటు దేశ పాలన రంగంలో జగ్జీవన్ రామ్ కీలక పోషించారు అని చెప్పారు. కాంగ్రెస్, జనతా ప్రభుత్వాలలో కీలకమైన శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవశాలి జగ్జీవన్ రామ్ అన్నారు. రెక్టర్ ఆచార్య డి సర్యచంద్రరావు మాట్లాడుతూ 117సంవత్సరాల తర్వాత కూడా ఆయన జయంతి వేడుకలు జరుపుకోవడం ఆయన ఘనతను తెలియచేస్తోంది అని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు అలతమన్నారు. ఎస్సీ, ఎస్టీ విభాగం సమన్వయకర్త డా శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల హెచ్ఓడి ఆచార్య మారుతి, విభగాదిపతులు, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం వేచి చూసి చనిపోయిన కృష్ణారావు కుటుంబాన్ని పరామర్శించిన పేర్నికిట్టు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పెన్షన్ కోసం వేచి చూసి చనిపోయిన వెంకట కృష్ణారావు కుటుంబాన్ని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి పరామర్శించారు. వెంకట కృష్ణారావు చనిపోవడానికి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయడే కారణం అని మచిలీపట్నం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆరోపించారు. కోర్టుల్లో వారి అనుకూల మనుషుల చేత కేసులు వేయించి పింఛన్ అవ్వాతాతల గడప వద్దకు చేరకుండా చేసి పేద వారి ఉసురు పోసుకున్నారన్నారు. కన్నీరు మున్నీరుగా విలపించిన మచిలీపట్నం కోన గ్రామాని కి చెందిన వెంకట కృష్ణారావు కుటుంబ సభ్యులు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికీ అండగా ఉంటామని ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రకాల సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటాను అని పేర్ని కృష్ణమూర్తి హామీ ఇచ్చారు.

## ప్రజాగళం యాత్రను విజయవంతం చేయండి



పామర్రు ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన పామర్రు లో జరుగనున్న ప్రజాగళం సంబంధించి గురువారం ఆ పార్టీ నాయకులు స్థల పరిశీలన జరిపారు. పామర్రు సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రజాగళం సభను నిర్వహించాలని ఆ పార్టీ నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు, అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా , పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ కోట వీరబాబు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేన , బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రచార జోరు పెంచిన దేశం పార్టీ



కంచికచర్ల ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : టిడిపి జనసేన బిజెపి బలపరిచిన నందిగామ నియోజకవర్గ అభ్యర్థిని తంగిరాల సౌమ్య ,విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాద్ లను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని దేశం పార్టీ ప్రచార జోరు కొనసాగిస్తుంది, స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు జుజ్జూరు రోడ్డు అరుంధతి ,అంబేద్కర్ కాలనీలలో గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని రంగాలను నిర్వీర్యంచేసిన ఘనత ఈ ముఖ్యమంత్రి కె దక్కిందని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ప్రభుత్వమని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి మన రాజధానిని మనం దక్కించుకోవాలని వారు కోరారు. మన పిల్లలు బంగారు భవిష్యత్తు బాగుండాలన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కావాలన్నా టిడిపిని గెలిపించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టినసూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గుత్తారత్నం,గుర్రం రామకృష్ణ, తాడపనేని లక్ష్మణరావు ,టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకట్రావు, గుత్తా ఓంకార్, జనసేన నాయకులు నాయని సతీష్, తోట ఓంకార్, కేబుల్ ప్రసాద్, శేషం కనక రత్నం, బర్రె శంకరారవు, బర్రె వాసు, మేడిద శ్రీను,నగరికంటి ఏసోబు,తోట మల్లి, నాగవరపు స్వామి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా గో వృషభ కళ్యాణ మహోత్సవం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాదివాడ వారి ఇంట గో వృషభ కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని వేకనూరు కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో గురువారం మాదివాడ వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు లోక కళ్యాణార్థం బ్రహ్మశ్రీ పాకల పాటి రామచంద్రరావు సిద్ధాంతి బ్రహ్మత్వంలో గో వృషభ కళ్యాణ మహోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించిన కళ్యాణంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభావతి 4 వ వర్ధంతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ దివంగత మంత్రి మండలి వెంకట కృష్ణారావు సతీమణి ప్రభావతి దేవి 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభాపతి చిత్రపటానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు, సాధువులకు 80 మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీ అధినేత మత్తి శ్రీనివాసరావుచ మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు, అడపా శ్రీనివాసరావు, పంచాయితీ మాజీ వార్డు సభ్యులు మైలా హరిబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాయపూడి అధికార ప్రతినిధి పదవికి రాజీనామా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి పదవికి రాయపూడి వేణు గోపాలరావు రాజీనామా చేసినట్లు తెలిపారు. గురువారం అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డ జనసేన పార్టీ అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్‌ను ప్రకటించడంతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 2022లో ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని, ప్రస్తుతం ఆ పదవికి రాజీనామా చేస్తున్నానని, ఈ విషయం వాట్సప్ ద్వారా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు పంపించానన్నారు. నా మిత్రులు, శ్రేయోభిలాషులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ మీడియా సమావేశం ద్వారా త్వరలో తెలియచేస్తామన్నారు.

## రానున్న శ్రీ రామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రానున్న శ్రీ రామ నవమి సందర్భంగా మచిలీపట్నం పండ్ల వర్తక సంఘం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వైఎస్సార్ పార్టీ శాసన సభ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు. చారిత్రాత్మక మైన కోనేరు సెంటర్లో ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు నవరాత్రులను అత్యంత వైభవంగా హైందవ సంస్కృతి ప్రజ్వరిల్లేలా గత 83 సంవత్సరాల నుండి పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ సందర్భంగా కోనేరు సెంటర్లో స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) వాసా, బాసు, చాంబర్ ఆఫ్ కామర్స్ పల్లపోతు సుబ్రహ్మణ్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదకూరపాడులో వైకాపాకు భారీ షాక్



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడులో వైకాపాకు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీలో కీలకంగా వ్యవహరించిన రైతు నాయకుడు కర్ణం వసంతరావు తన అనుయాయులు వడ్లమూడి సాంబశివరావు, పసుపులేటి శ్రీను లతో కలసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో వైకాపాను వీడారు. ప్రవీణ్ స్వయంగా నాయకులకు కండువా కప్పి పార్టులోకి ఆహ్వానించారు. సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ రైతు నాయకుడు వసంతరావు మాట్లాడుతూ వైకాపా పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని చిదిమేసారని, త్రాగు, సాగు నీరు ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వంలో కొనసాగలేక తెలుగుదేశం లో చేరినట్లు తెలిపారు. చంద్రబాబుతోనే ఆంధ్ర రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని త్వరలో వైకాపా నుండి పెద్ద ఎత్తున వలసలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు




గుంటూరు, మేజర్ న్యూస్ : పెరుగుతున్న ఎండల దృష్ట్యా నగరంలో ప్రజలకు, నగరానికి విచ్చేసే వారి దాహార్తి తీర్చాడానికి చలివేంద్రాల ఏర్పాటును పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలో చలివేంద్రాల ఏర్పాటు, సిబ్బంది కేటాయింపు పై నగరపాలక సంస్థ ఎస్.ఈ., ఇంజినీరింగ్ అధికారులకు సెట్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున నగరంలోని ప్రధాన కేంద్రాల్లో, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో నగరపాలక సంస్థ తరుపున షుమారు 45 ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించగా ఇప్పటికే 19 ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలినవి త్వరగా పూర్తి చేయాలని ఎస్ఈ ని ఆదేశించారు. గుంటూరు నగరానికి ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు రాకపోకలు చేస్తారని, వారికి త్రాగునీరు అందించడానికి చలివేంద్రాలు ఆవశ్యకమని తెలిపారు. ఏఈ ల వారిగా ఎన్ని చలివేంద్రాలు ఏర్పాటు అవసరం, వాటి ప్రతిపాదనలను పరిశీలించి వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చలివేంద్రాల్లో నిర్దేశిత సమయం వరకు త్రాగునీరు అందించేందుకు తగిన సిబ్బందిని కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఎస్ఈ ని ఆదేశించారు.

## మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో సుమారు 100 మంది వాలంటీర్లు రాజీనామా..!



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వాలంటీర్ల రాజీనామా పర్వం జోరుగా కొనసాగుతోంది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఎన్నికల సంఘం విధిస్తున్న ఆంక్షలతో నేరుగా రాజీనామాలకే వాలంటీర్లు సిద్ధమయ్యారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో సుమారు 100 మంది వాలెంటైర్లు ఒక్కసారిగా రాజీనామా చేయడం సంచలనం కల్గించింది.వారు తమ రాజీనామాలను అధికారులకు అందచేశారు.

## అవినీతి లేని అత్యున్నత పాలనే ఏపీ యునైటెడ్ ఫ్రంట్ లక్ష్యం



గుంటూరు, మేజర్ న్యూస్ : అవినీతి లేని అత్యున్నత పాలనే లక్ష్యంగా ఏపీ యునైటెడ్ ఫ్రంట్ పని చేస్తుందని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ ఏపీ యునైటెడ్ ఫ్రంట్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ంలో జరగనున్న ఎన్నికలు సజావుగా జరగాలన్న మరియు సమర్థవంత పాలన జరగాలన్న వెంటనే వాలంటరీ వ్యవస్థను మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన దర్శి జవహర్ రెడ్డిని విధులు నుండి తొలగించాలని, రాష్ట్రంలో శాంతి భద్రత విషయంలో విఫలమైన రాష్ట్ర డిజిపి రాజేందర్ రెడ్డిని వెంటనే విధులలో నుండి తొలగి ంచాలని ఎన్నికల కమిషన్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రభు త్వమే మద్యం తయారు చేస్తూ మద్యమే ఆదాయ వనరుగా మార్చుకుంది అని రాష్ట్ర ప్రభుత్వం మద్యం తయారుచేసి అధిక ధరలకు ప్రజలకు విక్రయించి ప్రజల యొక్క ఆరోగ్యంతో ఆటలాడుతుందని మండిపడ్డారు. మద్యం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్షల రూపాయల పేద ప్రజల రక్తం పిండి దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. అదేవిధంగా దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం మరియు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల మీద దాడులకు జరుగుతూ ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో అవినీతి లేని అందరికీ సమాన అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికి సక్రమంగా అందే విధంగా అవినీతిని అంతం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజల అభివృద్ధి అభ్యున్నతి ధ్యేయంగా పరిపాలన అందించేందుకు ఏపీ యునైటెడ్ ఫ్రంట్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి పరిచయం చేశారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏపీ యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జల్ది అనిల్ కుమార్ ను గుంటూరు పార్లమెంటు ప్రజలందరూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ధారా నాగేశ్వరరావు, నీలం రమేష్ బాబు, ఎన్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మాచవరంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

మాచవరం మేజర్ న్యూస్ : మాచవరం మేజర్ పంచాయతీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో మద్దు నాగేశ్వరావు, కుటుంబాన్ని పరామర్శించి తన కుమార్తె మధు పావని కాలు విరిగిన సందర్భాన్ని ఎమ్మెల్యే కాసు దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లగా సమస్య పరిష్కరింప చేస్తానని హామీ ఇచ్చారు. మరి ఏసమ్మ, సంగీత రాలను పరామర్శించారు. కీర్తిశేషులు కళాకారుడు హార్మోనిస్ట్ పొత్తూరు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించాడు. ఎస్టీ కాలనీలో, పద్మశాలియ కాలనీలో, ముస్లింలను పరామర్శించి భరోసా



ఇచ్చారు. వారి వెంట జడ్పిటిసి జై శివా యాదవ్, ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి, ఎంపీపీ టు చింతపల్లి పెద్ద సైదా, స్థానిక మేజర్ గ్రామస్ పంచాయతీ సర్పంచ్ రాగిడి సరేష్, సొసైటీ పర్సన్ ఇన్చార్జి అంబటి కోటయ్య, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, ఎంపీటీసీలు మధు కృష్ణ ఆంజనేయులు సిహెచ్ గురవయ్య, వడ్లమూడి శివకృష్ణ, తండు కాశి విశ్వనాధ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తురకపాలెం లో టిడిపి మండల ఇఫ్తార్ విందు. యరపతినేని



మాచవరం మేజర్ న్యూస్ : మాచవరం మండలం తురకపాలెం గ్రామం నందు రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన "ఇఫ్తార్ విందు"లో గురజాల నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, యరపతినేని రమేష్ పాల్గొనటం జరిగింది. ఈ సంద ర్భంగా ముస్లిం మత పెద్దలతో కలసి దువాలో పాల్గొనటం జరిగిం ది. ఈ సందర్భంగా ఉమ్మడి పార్టీల అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కాసు మహేష్ రెడ్డికి యరపతినేని శ్రీనివాసరావు తన సొంత డబ్బులతో నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని ఆయనకు తెలియటం లేదని ఆయన అన్నారు. కాసు మహేష్ రెడ్డి,కాదని క్యాష్ మహేష్ రెడ్డి అని ఆయన అన్నారు. ముస్లింల ఓట్లు అడిగే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదు అని ఆయన అన్నారు. తన సొంత డబ్బులతో హజ్ యాత్రకు ముస్లింలు పంపినది యరపతినేని నియోజకవర్గ ప్రజలకు తెలుసని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, మండల కన్వీనర్ బడిగు ంచల వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు షేక్ అస్సాన్వలి, మాజీ సర్పంచ్ మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ అలీ, నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ మాబు, అల్లావుద్దీన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ పరిధి లో 92% శాతం పెన్షన్ పంపిణీ





మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు గురువారం మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి లోని అన్ని సచివాలయల పరిధిలో పెన్షన్ పంపిణి కార్యక్రమములో భాగంగా నగర పాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్ పెన్షన్ పంపిణి ప్రక్రియ ను పరిశీలించారు. అదే విధంగా పెన్షన్ దారులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. వికలాంగులు, దివ్యాంగులు, వితంతువులు, చక్రాల కుర్చీలో వుండే వికలాంగులకు, మంచాలలో వుండే వృద్దులకు, స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ ఇచ్చు విధముగా ఏర్పాట్లు చేయడం జరిగినది అని ఆయన తెలిపారు. మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి లోని అన్ని వార్డు సచివాలయాల్లో లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. సూపర్వైజర్ అధికారులు వారికి కేటాయించిన వార్డుల్లో ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పింఛన్ అందేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. పలు సచివాలయాల్లో పర్యటించి పింఛను సొమ్ముల పంపిణీని పరిశీలించారు. అలానే అందరు సచివాలయ సిబ్బంది తమ తమ వార్డుల లోని పెన్షన్ లబ్ది దారులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పంపిణీ కార్యక్రమం సజావుగా సాగే విదేముగా చూడవలెనని ఆదేశించారు.

# వాలంటీర్స్ లేకపోతే పాలనా వ్యవస్థ స్తంభించిపోయిందా!



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థలో చట్టబద్ధంగా భాగస్వాములు. వాలంటీర్స్ చట్టబద్ధమైన వ్యవస్థలో ఉద్యోగులు కాదు. వారికి కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదు. కాంట్రాక్టు లేదా పొరుగు సేవలు అందించే ఉద్యోగుల తరహా ఉద్యోగులు కాదు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అయిన ప్రయివేటు సైన్యమే వాలంటీర్స్ వ్యవస్థ. వారికి, ప్రభుత్వ ఖజానా నుండి గౌరవ వేతనం కింద ఐదు వేలు చెల్లిస్తూ వస్తున్నారు. గౌరవ వేతనం పెంచమని వాలంటీర్స్ విజ్ఞప్తి చేస్తే, మీరు "సేవకులు" మాత్రమేనని ముఖ్యమంత్రి వారికి హితబోధ చేశారు కదా! రాజకీయ లబ్ధికోసమే ఏర్పాటు చేసుకొన్న చట్టబద్ధంకాని వ్యవస్థ వాలంటీర్స్ వ్యవస్థ. 73 %ఱ% 74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలను పటిష్టవంతం చేయడానికి బదులు వాలంటీర్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి బలహీనపరిచారు. సాధారణ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నది. చట్టబద్ధమైన వ్యవస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులుకాని వాలంటీర్స్ ను ఎన్నికల కమీషన్ పక్కన పెట్టడం స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ముందు షరతు. కొన్ని నెలల క్రితమే ఎన్నికల కమీషన్ వాలంటీర్స్ ను ఎన్నికలకు సంబంధించిన పనుల నుండి దూరం పెట్టమని ఆదేశాలు జారీ చేసింది కదా! రాష్ట్ర ప్రభుత్వం, పాలక పార్టీ ఆ ఆదేశాలను ఖాతరు చేయకపోగా ఆ వ్యవస్థను దుర్వినియోగం చేసింది. ఎన్నికల కమీషన్ తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది. పైపెచ్చు, హైకోర్టు కూడా ఆదేశించింది. "వాలంటీర్స్" లేకపోతే పాలనా యంత్రాంగమే స్థంభించిపోయిందన్న వాతావరణం సృష్టించడం ప్రభుత్వ యంత్రాంగానికే తలవంపులు. పాలక పార్టీ ఎందుకు గావుకేకలు పెడుతున్నదో! ప్రతిపక్షాల మీద నెపం నెట్టే ప్రయత్నం చేసిందో అందరికీ విధితమే.

# పేదవాళ్ళ కన్నీళ్లలో వైసీపీ కొట్టుకుపోవటం ఖాయం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అధికారం కోసం ఎలాంటి అరాచకాలకైనా పాల్పడే వైసీపీ నేతల చూపు ఇప్పుడు వృద్ధులు , వికలాంగులపై పడిందని , పింఛన్ల పంపిణీపై వైసీపీ కుట్ర రాజకీయాలకు తెరతీసి పేదల జీవితాలతో చెలగాటమాడుతుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కన్నీళ్లలో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోవటం ఖాయమని ఆయన అన్నారు. పింఛన్ కోసం సచివాలయాలకు వచ్చిన వృద్ధులకు , వికలాంగులకు జనసేనాని పిలుపుమేరకు గురువారం ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అసలే వేసవికాలం కాలం కావటంతో ఎండలు మండుతున్నాయని ఈ నేపథ్యంలో వైసీపీ నేతలకు కనికరం కూడా లేకుండా దుష్ట రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వృద్ధుల ఉసురు ఊరికే పోదన్నారు. ఖజానాలో ఉన్న డబ్బు మొత్తాన్ని తన అనునూయులకు , బినామీలకు కట్టబెట్టిన జగన్ రెడ్డి సామాజిక పింఛన్ల పంపిణీకి మాత్రం ఇప్పటికీ పూర్తి స్థాయిలో డబ్బు పంపిణీ చేయకపోవడం దుర్మార్గమన్నారు. తన చేతకానితనాన్ని విపక్షాలపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డికి శవ రాజకీయాలు చేయటం వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. అయితే శవ రాజకీయాలకు కాలం చెల్లిందన్న వాస్తవాన్ని వైసీపీ నేతలు గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ఉమ్మడి ప్రభుత్వంలో ఏర్పడ్డాక సంపద సృష్టితో మరిన్ని సంక్షేమ పథకాలు అమలచేసేందుకు కృషి జరుగుతుందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో రెల్లి యువనేత సోమి ఉదయ్ కుమార్ , 22 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ , నందూరి స్వామి , మహేష్ , మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి అగ్రహారాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా - గళ్ళా మాధవి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు అగ్రహారాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. గురువారం 30వ డివిజన్ ఏ.టి అగ్రహారంలో జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్రతో కలిసి గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా మాధవి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పధకాలను వివరించారు. బాబుతోనే సంక్షేమం సాధ్యమని మాధవి తెలిపారు. ఈ సందర్భముగా మాధవికి మహిళలు తమ ఆవేదనను వెళ్లబోసుకున్నారు. డ్రైనేజి మురుగు రోడ్ల మీద పారుతున్నదని, దీని వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన మునిసిపల్ అధికారుల స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేసారు. అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమని మాధవి తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వెనుకబడిన డివిజన్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి, గుంటూరు పశ్చిమను అభివృద్ధిలో ఉన్నత స్థాయిలో నిలుపుతా నని మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ వెంకటేష్ యాదవ్ , డివిజన్ అధ్యక్షుడు కురంగి శ్రీనివాస్, పేరం అనిత, షాహిద్ బాబు, జనసేన డివిజన్ అధ్యక్షుడు దాసరి వెంకటేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సురేష్, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతలపై కఠిన చర్యలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: 'రైతుకు న్యాయం చేయలేని ఈ ప్రభుత్వం గంజాయి విక్రేతలకు కొమ్ము కాస్తుంది. అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును అరెస్ట్ చేయగలిగిన వైసీపీ ప్రభుత్వం గంజాయి స్మగ్లర్లను మాత్రం కనీసం టచ్ చేయలేకపోతోంది.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలంలో డాక్టర్ పెమ్మసాని గురువారం పర్యటించారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి మండలంలోని శృంగారపురం, రేవేంద్రపాడు తుమ్మపూడి చిలువూరు గ్రామాల్లో ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, దళితులు, రైతులు, ఇలా పలు వర్గాలను ఆయన కలిశారు. సంబంధిత స్థానిక సమస్యలను ఆయా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగన్ ఓట్ల రాజకీయం అనంతరం డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ 'రోడ్లు వేయడం కంటే రూ. 2 వేలతో ఓట్లను కొనుక్కోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారు. 2014-19 మధ్యలో టీడీపీ వేసిన రోడ్లే తప్ప గడిచిన 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక రోడ్డు కూడా వేయలేదు. పనికి డిమాండ్ ఉంటే ఆదాయం పెరుగుతుంది. టిడిపి ప్రభుత్వం ఆ సూత్రాన్ని అవలంబించి భవన నిర్మాణ కార్మికులకు, వ్యవసాయ కూలీలకు ఆదాయం కల్పించింది. కానీ నేటి ప్రభుత్వం ఖర్చులు పెంచిందే తప్ప ఆదాయాన్ని రూపాయి కూడా పెంచలేకపోయింది. ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారు. ప్రస్తుత నిరుద్యోగులతో పాటు రాబోయే ఐదేళ్లలో విద్యావంతులకు కూడా ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. నేను, లోకేష్ గారు కలిసి సాధ్యమైనన్ని ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తాం. విచ్చలవిడి గంజాయి. 2019 ముందు ఎప్పుడైనా గంజాయి పేరు విన్నారా? ఈ ప్రభుత్వం హయాంలో విచ్చలవిడి గంజాయి పేట్రేగిపోవడంతో పాటు కనీసం ఒక్క గంజాయి స్మగ్లర్ ను కూడా శిక్షించలేని దుస్థితి ఏర్పడింది. ఒక్కసారి మత్తుమందు అలవాటు అయితే జీవితంలో మానలేరు. ఆ అలవాటుకు బానిసలైతే మందు కూడా లేదు. చంద్రబాబు లాంటి నాయకులను అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించగలరు తప్ప రాష్ట్రంలో గంజాయి స్మగ్లర్లను విక్రేతలను మాత్రం అరెస్టు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. మంగళగిరిలో బ్రదర్స్ అరాచకం. అయోధ్య రామిరెడ్డి ఆర్జించిన అక్రమ సంపాదనతో మంగళగిరి కి వచ్చి రాజధానిని ప్రజలకు దూరం చేశారు. కుల, మతాల విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్నారు. ఇక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అయితే జగన్ అపాయింట్మెంట్ తీసుకోవడానికి నానా కష్టాలు పడాలి. దాదాపు 100 ఏళ్ల క్రితం నిర్మించిన రేవేంద్రపాడు వంతెనను పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే పట్టించుకోలేదు. లోకేష్ వంటి నాయకులు ఈ వంతెన నిర్మాణం వంటివి చేపట్టగల సమర్థులు. రూ. 10 కోట్ల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ కు టిడిపి హయంలో ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పనులు నిలిపివేసింది. టీడీపీకి పేరొచ్చే ఏ పనినైనా ప్రారంభించాలంటేనే జగన్ ప్రభుత్వం వణికిపోతుంది. రైతులకు అన్యాయం చేస్తోన్న జగన్. అన్నం పెట్టే రైతుకు అనాదిగా నకిలీ ఎరువులు, కోల్డ్ స్టోరేజ్ లేమి, గిట్టుబాటు ధరలు లేక నష్టాలు, వర్షాభావ పరిస్థితులు ఇబ్బందులతో పడుతుంటే... ఎప్పుడు లేని విధంగా ఈ ప్రభుత్వం వచ్చాక సాగు నీటి సమస్య మొదలైంది. తొలిసారి ఈ సమస్య వింటున్నాం. ప్రతీ ఐదేళ్లకు టెక్నాలజీ మారిపోతుంది. అయినా రైతు వ్యవసాయంలో అభివృద్ధి కనిపించడంలేదు. నూతన తరహా పంటలపై రైతులకు అవగాహన కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. రైతుల బలహీనతలను అడ్డుపెట్టుకుని వైసీపీ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుంది. ' అని వివరించారు. ఈ పర్యటనలో వాణిజ్య విభాగం కార్యదర్శి గూడూరు వెంకట్రావు, దుగ్గిరాల మం. పార్టీ అధ్యక్షులు కేసంనేని అనిత, ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీ, మాజీ సర్పంచ్ నర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి సుభాని రాజీనామా



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి గురువారం గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సుభాని మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, మైనార్టీ ఓటు బ్యాంకు ని వాడుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా వారిపై ఈ ప్రభుత్వంలో దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఉదాహరణకు నాపై ఎమ్మెల్యే మద్దాలి గిరి,అతని పీఏ మధు కొంతమంది వ్యక్తులచే నాపై దాడి చేయించడం జరిగింది అన్నారు.వారిపై అధికారులకు మరియు వైసీపీ పార్టీలో ఉన్న నాయకులకు దాడికి సంబంధించిన వివరాలను సాక్షాలతో సహా తెలిపినప్పటికీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో ఆత్మాభిమానం గల నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందన్నారు.అధికార పార్టీలో వక్ఫ్ బోర్డ్ పదవిలో ఉన్న నాపై దాడి జరిగితే న్యాయం చేయలేని ఈ ప్రభుత్వం ఇక సామాన్యులకు ఏ విధంగా న్యాయం చేయగలదన్నారు.వైసిపి అధికారంలో వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీల వ్యక్తుల పైనే కాకుండానే సొంత పార్టీ కార్యకర్తలు కూడా వైసిపి నాయకులు హత్యలకు దాడులకు పాల్పడ్డారన్నారు. ఒక ఛాన్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ సాక్షిగా అమరావతినీ రాజధానిగా అంగీకరించి,ఇప్పుడు మూడు రాజధాలంటూ మూడు ప్రాంతాల ప్రజలను మోసం చేసిందన్నారు.రాజధాని పట్ల సరైన నిర్ణయం లేకపోవడంతో విద్యార్థి,యువత అభివృద్ధికి నోచుకోక వారి భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు.మరి ముఖ్యంగా ముస్లింలను ఓటు బ్యాంకు వాడుకొని ఈ ప్రభుత్వం సబ్సిడీ లోన్లు ఇవ్వకుండా,విదేశీయ విద్య, దుల్హన్ పథకంలో అనేక ఆంక్షలు పెట్టి దుల్హన్ పథకాన్ని పేదలకు ఇవ్వకుండా చేయడం జరిగిందన్నారు.పేద ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు వడ్డీ లేని రుణాలు ఇస్తానని జగన్ హామీ మోసం చేశాడన్నారు.మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక రూపాయి కూడా కార్పొరేషన్ కు కేటాయించకుండా జగన్మోహన్ రెడ్డి మోసం చేశారన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం యొక్క విధానాల నచ్చక,కొత్త పరిశ్రమలు రాక,ఉన్న పరిశ్రమలు వెళ్లిపోవడంతో ఉపాధి లేక 30 సంవత్సరాల వెనుకబాటుకు ఆంధ్ర ప్రదేశ్ గురైందన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా రోడ్లు అధ్వానం గా తయారై ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.రానున్న ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సోదరులు అందరూ కలిసి కట్టుగా ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. త్వరలో ఏ పార్టీలోకి చేరే నిర్ణయాన్ని తెలియజేస్తాను.

# నేడు మచిలీపట్నంలో పెద్ద ఎత్తున ర్యాలీ




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మచిలీపట్నంలో నియోజకవర్గ పరిధిలో ర్యాలీని పురస్కరించుకొనివారి తనయుడు వల్లభనేని అనుదీప్ మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి పత్రిక మిత్రులకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వల్లభనేని అనుదీప్ మాట్లాడుతూ మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పర్యటనకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని ప్రచారం కల్పించవలసిందిగా కోరుతూ కార్యక్రమ వివరాలను తెలిపారు. (జనసేన, టీడీపీ, బీజేపీ) ఉమ్మడి అభ్యర్థులైన మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మచిలీపట్నం టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, బీజేపీ పార్టీ మచిలీపట్నం ఇన్చార్జ్ సోడిశెట్టి బాలాజీ శుక్రవారం సాయంత్రం 4గంలకు మూడు స్తంభాల సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి కోనేరుసెంటర్, రేవతి సెంటర్, లక్ష్మీ టాకీస్ అంబేద్కర్ సర్కిల్, జిల్లా పరిషత్ సెంటర్‌లి, చిలకలపూడి సెంటర్, పరాస్‌పేట సెంటర్ నాయర్ బడ్డిసెంటర్, రామానాయుడుపేట సెంటర్, జవ్వారుపేటసెంటర్, చింత చెట్టు సెంటర్ నాగబోతరావు సెంటర్ మీదుగా మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ బృందావన్ థియేటర్ పక్కన ఉన్న టీడీపీ కార్యాలయానికి చేరుకుని అనంతరం పరిచయ కార్యక్రమం జరుగుతుందని జనసేన, టీడీపీ, బీజేపీ, నాయకులు కార్యకర్తలు మహిళా విభాగం, ఎన్డీఏ కూటమి వివిధ విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొంటారని కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తగు ప్రచారం కల్పించవలసిందిగా వల్లభనేని అనుదీప్ కోరారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్, గడ్డంరాజు, పినిశెట్టి వేణు, మహమ్మద్ సమీర్, కర్రీ మహేష్, కూనపురెడ్డి ప్రసాద్, గంపలకృష్ణ, తోటభాస్కర్, పృధ్వి, నాగరాజు, ఆంజనేయులు, శాయనశివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# వేసవిలో వృక్షాలు తొలగింపా...?

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ– కోడూరు ప్రధాన పంటకాలువ వెంబడి ఉన్న మహా వృక్షాలను తొలగిస్తున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పాదచారులు ఎండ వేడికి తట్టుకోలేక వృక్షాల క్రిందకు చేరడం పరిపాటి. ఈ తరుణంలోనే ఈ వృక్షాలను తొలగించడంతో బాటచారులు ఆందోళన చెందుతున్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ప్రతి ఒక్కరూ చెట్లను నాటండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఊదరకొడుతూ ఉంటారు. ఈ తరుణంలో వేసవిలోనే చెట్ల తొలగింపు కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. అవనిగడ్డ– కోడూరు ప్రధాన రహదారికి పంట కాలువ వైపు ఉన్న పెద్ద పెద్ద చెట్లను రామచంద్రాపురం నుండి వి కొత్తపాలెం వరకు ఉన్న చెట్లను గత రెండు రోజులుగా తొలగిస్తున్నారు. రహదారికి అడ్డంలేకున్నా చెట్లను తొలగించడంలో ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాల్సి ఉంది. ఉన్నత అధికారులు ఈ సంఘటనపై చర్యలు తీసుకుని పెద్ద పెద్ద వృక్షాల తొలగింపు కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

# నా భూమిని నాకు ఇప్పించండి...



**కృత్తివెన్ను ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :** నా భూమిని నా భర్త అన్నదమ్ములైన ఏలూరి శేషుబాబు, సత్యనారాయణ, వారి కుమారులు ఏలూరి రంగబాబు, పవన్ కుమార్, కృష్ణ బాబు అనేవారు ఆక్రమించుకుని నాపై దాడి చేస్తున్నారని ఏలూరి వెంకటలక్ష్మి బుదవారం రాత్రి కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని చిన్న గొల్లపాలెం గ్రామానికి చెందిన ఏలూరి రంగబాబు తదితరులు మాకు వాటాగా చెందవలసిన భూమిని ఇవ్వకపోగా నా పుట్టింటి వారు ఇచ్చిన నగలను ఆస్తిని అమ్ముకుని 5.94 ఎకరాల భూమిని 20 సంవత్సరాల క్రితం ఏలూరి సత్యవతి వద్ద కొనుగోలు చేసుకున్నానని దానిలో సరుగు తోట వేస్తే దానిని కూడా ఆక్రమించుకుని సరుగు తోటను బొలిశెట్టి నాగబాబు అనే వ్యక్తికి అమ్మేస్తున్నాడని నా పొలంలో ఉన్న ఫలసాయాన్ని అమ్ముతుంటే అడ్డగించినందుకు నాపై దాడి చేస్తున్నాడని ఆమె ఆరోపించారు. నా భర్త కరోనా సమయంలో మరణిం చారని నాకు ముగ్గురు సంతానం ఉన్నారన్నారు. రంగబాబు నా మరిది కుమారుడని వారితోపాటు మాకు కూడా సమాన హక్కులు ఉంటాయన్నారు. అందరూ ఒక తండ్రి కుమారులు అయినప్పుడు వారితోపాటు నా భర్తకు కూడా ఆస్తిలో వాటా వస్తుందని దానిని కూడా ఇప్పించాలని ఆమె అధికారులకు విన్నవించారు. నా భూమి లో నేను ఉంటే వారి వచ్చి నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి వద్దకైనా సహాయం కోసం వెళుతుంటే వారిని భూ కబ్జాదారులుగా చిత్రీకరించే ప్రయత్నం రంగబాబు చేస్తున్నాడని నాకు ఎవరి సహాయ సహకారాలు అందకుండా నన్ను ఒంటరిని చేసి నా పొలం కాజేయాలని చూస్తున్నాడని ఆమె వాపోయారు. జెడ్పిటిసి మైల రత్నకుమారి, వీర్రాజు, కొక్కిలిగడ్డ బాపూజీ, దీప్తిమహంతి సతీష్, తదితర వారాలపై అన్యాయంగా నిందల మోపి అల్లరి పాలు చేస్తున్నాడని వారికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏలూరి రంగబాబు అనే వ్యక్తిపై రౌడీ షీట్ ఉందని అంతేకాకుండా చాలా కేసులు ఉన్నాయన్నారు. వారి దాడి నుంచి నన్ను రక్షించి నా పొలాన్ని నాకు అప్పగించవలసిందిగా కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

**ఆర్ఐ శివప్రసాద్‌ను వివరణ కోరగా...**

ఏలూరి రంగబాబు అనే వ్యక్తిపై పలు ఫిర్యాదులు అందాయని వారి తాతలనాటి పొలాలు వివాదాలు జరుగుతున్నాయని మా రెవెన్యూ కార్యాలయం నుంచి వారికి ఎటువంటి పాస్ బుక్కులు జారీ చేయలేదని వారికి లింక్ డాక్యుమెంట్స్ కూడా లేవన్నారు. అతనిపై జాయింట్ కలెక్టర్ వద్ద ఆర్ ఓ ఆర్ ఫిర్యాదులు కూడా ఉన్నాయని తెలిపారు.



## సీటు మాదే... విజయం మాదే

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఖరారు చేయడంతో అవనిగడ్డలో భారీ ఎత్తున ఆ పార్టీ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. మండలికి అభ్యర్థిత్వం ఖరారు అయినట్లుగా ప్రచార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ఆ పార్టీ నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున మండలి స్వగృహానికి చేరి మండలి తనయుడు మండలి వెంకట్రామ్‌కు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆ ఇంటి ఆవరణలో పెద్ద ఎత్తున టపాసులను పేల్చి సంబరాలను జరుపుకున్నారు. కూటమి అభ్యర్థిగా మండలిని ప్రకటించడంతోనే విజయం సాధించినట్లయ్యిందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వైఫల్యాలను ఎండగట్టి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని అన్నారు.

## జోరుగా తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం





**నందిగామ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** పట్టణ శివారు అనాసాగరం గ్రామంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య లు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. పట్టణం లో వైసీపీ పాలనలో అవినీతి తప్ప మరేం అభివృద్ధి లేదు. వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుంది. అధికారంలోకి రాగానే నారా చంద్రబాబునాయుడు 4,000 రూపాయలు పెన్షన్ ఇస్తారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో గెలుపు కోసం చేయని అసత్య ప్రచారాలు లేవు. రానున్న ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలు గుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి



**నందిగామ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి నందిగామ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి ప్రతి కుటుంబాన్ని వైద్య పరంగా, విద్య పరంగా, న్యాయ పరంగా ఆదుకుంటాను, అండగా ఉంటాను అని తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి, విజయవాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి జై భీమ్ శ్రీనివాస అన్నారు. నియోజకవర్గ పలు గ్రామాలు పర్యటిస్తూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే, నందిగామ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోని పిల్లలకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తానని న్యాయ సహాయం చేస్తూ అండగా ఉంటానని అన్నారు.ప్రజల యొక్క సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి రాత్రి, పగలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని,జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు. నేను ఎమ్మెల్యే అయితే మీ ఇంట్లో సొంత వ్యక్తి ఎమ్మెల్యే అయినట్లుగా, గుర్తించాలి గమనించాలని ప్రజలందరినీ ప్రార్థించినారు.వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ రబ్బర్ రబ్బర్ స్టాంప్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చవలసిన ప్రజలందరిని జై భీమ్ శ్రీనివాస్ కోరారు.